



# పుణ్యపురుషుడా— జాగ్రత్త!

సత్యవోలు కేశవరావు

జీవితాని కో పరిధి గీసుకొని దానిలోనే రాజీ పడతారు కొందరు. ఆలోచనలలో హిమాలయమంత పెరిగా మనుకొని, ఎవరెస్టు శిఖరమంత ఆశల్ని పెంచుకొని అవి తీరక పోయేసరికి నిస్పృహపడి వాపోతూంటారు మరి కొందరు. ఏది ఏమైనా మన శక్తి సామర్థ్యాలను ఎక్కువగా మనమే వూహించుకొని ఎదటి వాళ్ళు సమర్థులవుతున్న కొద్దీ వారి పట్ల ఈర్ష్య పెంచుకోవడం అవివేకమే అనిపించుకొంటుంది.

చిత్రవిచిత్రమైన మనస్తత్వాల మధ్య చిక్కుకొన్నాం మనం. ఒకరు ధనార్జన ఉన్నతమైనదంటే, మరొకరు ప్రేమించడం గొప్పదంటారు.. నిస్వార్థానికి ఒకరు ప్రాముఖ్యం ఇస్తే నిరాడంబరాన్ని మరి కొందరు పాటించాలంటారు. ఏది ఎలా అయినా "ప్రేమ" అనే పదానికి ఒకరకంగా ఉన్న నిర్వచనానికే ఎక్కువ పబ్లిసిటీ లభిస్తోంది. మిగతా రకాల నన్నింటిని మనం కావాలను కొంటాం కానీ పట్టించుకోం. ఈ కోవలో ఉన్న సూరిబాబు




బాల్యంలో గనక పిప్పి పళ్ళు వస్తే, పళ్ళన్నీ వంకరటింకరగా తయారవుతాయి—
మీ చిరునవ్వు మరి యిక మటుమాయం ఎప్పడికీ. మీ పళ్ళకి మీరు బినాకా
ఫ్లోరైడ్* రక్షణ యిస్తేనే తప్ప.

ప్రపంచమంతా చేసిన పరీక్షల వల్ల రుజువైంది—పిప్పి పళ్ళు రాకుండా నిరోధించే విధంగా పళ్ళను గట్టి పరచేది, టూత్ పేస్టులో గల ఫ్లోరైడ్ అనే పదార్థం మాత్రమే—పంటి ఎనామెల్‌తో యదార్థంగా కలిసి పనిచేసే పదార్థం యిదేనని. బినాకా ఫ్లోరైడ్‌లోని 'ఎక్కువ కాలం నిలిచే' ఫలితం, పిప్పి పళ్ళ ప్రభావాన్ని పెరగకుండా చేసే క్రిములను అరికట్టి బాధ కలిగించే పంటి డొల్లల్ని నిరోధిస్తుంది.

*అన్నిటికన్న అధిక ఫలితాన్నిచ్చే
ఫ్లోరైడ్ కాంపౌండ్,
మోనోఫ్లోరోఫాస్ఫేట్
దీనిలో వుంది.




గట్టి పళ్ళ కోసం, పిప్పి పళ్ళు రాకుండా నిరోధించటం కోసం—

# బినాకా ఫ్లోరైడ్

అగ్రశ్రేణికి చెందిన భారతదేశపు,
ప్రభావంగల మొట్టమొదటి ఫ్లోరైడ్ టూత్‌పేస్ట్

U-BF 7/7 tel

రోజుకి ఇద్దర్ని ప్రగాఢంగా ప్రేమించానంటాడు. అతని గురించి అతనికే తెలీదు. ఒకపని చెయ్యాలి అనే సంకల్పం ఉండదు. ఏ సమయానికి ఏది తోస్తే అదే చేస్తాడు. సూరిబాబుకి చిన్ననాటి స్నేహితుడు రాంబాబు. ఉదయమే కాఫీ దగ్గర నుంచి బీటులో సహా రాత్రి పడుకొనే వరకూ కలిసి ఉండేవారు. రాంబాబు, సూరిబాబు. డబ్బు, పలుకబడి ఉన్న సూరిబాబు తాను చేసే కంపెనిలోనే రాంబాబుకి ఉద్యోగం వేయించాడు. దాంతో మరీ దగ్గరయ్యారు. ఒకరోజు ఇద్దరూ బస్‌స్టాప్ చేరుకొన్నారు. అక్కడ వాళ్ళ కంపెనీలోనే పని చేసే సుజాత కనిపించింది. ఆమెతో పరిచయం పెంచుకొన్నాడు సూరిబాబు.

"రాంబాబూ! ఈ అమ్మాయిని ఎక్కడో బాగా చూసినట్లుగా ఉంది" అన్నాడోనాడు.

అదేమాట మాధురిని చూసినపుడు, లక్ష్మీకాంతాన్ని పరిచయం చేసినప్పుడు, సుశీలను కలిసినప్పుడు అన్నాడు. ఆ మాటలు వినివిని విసుగెత్తి— "క్రితం జన్మలో నీ వైఫ్ అయి ఉంటుందిలేరా" అని తేల్చిపారేశాడు—రాంబాబు.

అయినా సూరిబాబు వదల్లేదు. లక్షల సార్లు అదే చెబుతున్నాడు. దాంతో వళ్ళుమండి— "ఒరే! కిందటి జన్మలో కాంతల్ని బాధించిన జరాసంధుడవయి ఉంటావు. అందుకే ఇంత జ్ఞాపకం" అన్న రాంబాబుతో నాల్గైదు రోజులు మాట్లాడలేదు సూరిబాబు. ఆ తర్వాత సత్యవతి తనతో టిఫిన్‌కి వచ్చిందని మురిసిపోయి రాంబాబుని సినిమాకి తీసుకెళ్ళాడు.

సూరిబాబు కథలు రాసేవాడు. నీ కథ బాగుంది. అని ఎవడైనా అన్నాడా ఇక వాని పని ఖాళీ. పీడి ఆశయాల దగ్గర్నుంచి రాయబోయే కథల్లోని విశేషాలతో సహా వదలకుండా చెప్పి ఎదుటివాడ్ని మహాబోరు కొట్టించేవాడు. ఈ విషయాన్ని ఒకసారి రాంబాబు చాలా సీరియస్‌గా అడిగాడు. అపుడు సూరిబాబు—

"చూడవోయి రాంబాబూ! మనం నలుగురితో చెపితే వారు మరో నలుగురితో, వారు మరి కొందరితో చెప్పి మన పాపులారిటీని పెంచుతారోయ్" అన్నాడు.

ఒకసారి సూరిబాబు రాసిన కథ అచ్చయింది. అది ఖర్మకాలిఒకఅమ్మాయి చదివి'సూరిబాబుగారు. మీ కథ చదివా—చాలా బాగుంది" అంది. ఇక చూసుకోండి—సూరిబాబు హిమాలయా లెక్కినంత సంబర పడ్డాడు. లక్ష రూపాయల లాటరీ వచ్చినంతగా సంతోష పడ్డాడు. ఇక ఆరోజు రాత్రి రెండింటి వరకూ రాంబాబుకి నిద్రలేదు. సూరిబాబు కబుర్లకి అంతంలేదు. వింటూనే నిద్రపోయాడు రాంబాబు.

మర్నాటి నుంచి ఆ అమ్మాయిని రోజూ కలవడం సూరిబాబు దిన చర్యలో ప్రధాన భాగం అయింది. ఆమే సుజాత. కొన్ని రోజుల తర్వాత సూరిబాబు సుజాతని ప్రేమిస్తున్నానన్నాడు. దానికి రాంబాబు ఆశ్చర్య పోలేదుకాని "ఒరే సూరిబాబు! ఎంత మందిని ప్రేమిస్తావురా?" అని అడి

గాడు. ఒక్కసారిగా సూరిబాబు సీరియస్ అయ్యాడు. "నీకేం తెలుసురా ఇడియట్. . . మిగతావాళ్ళ సంగతి వేరు. ఆమె విషయం వేరు. అందరితో సుజాతను పోల్చకు" అన్నాడు. ఇక ఆ విషయానికి నీళ్ళొదిలాడు రాంబాబు. ఆతర్వాత రాంబాబుకు తెలుసున్న సుజాత ఫ్రెండొకడు కనిపించి, సూరి బాబు సుజాతని పెళ్ళాడతానన్నట్లు, ఆమె నిరాకరించినట్లు, సరదాగా మాట్లాడితే వెధవ అర్థాలు తీస్తావా అన్నట్లు ఆపైన సెంటిమెంటల్ ఫూల్ అని సూరిబాబును తిట్టి పంపించిందని చెప్పాడు. రాంబాబు మళ్ళీ సుజాత గురించి ఎప్పుడూ మాట్లాడలేదు.

* * *

"చ. . చ. . సూరిబాబుగాడు లేకపోవడంతో చాలా చిరాగ్గా ఉంది. ఎప్పుడు చూసినా వెధవ ఆఫీసు. . . అదే పని. . పరమ బోరు కొడుతోంది. సినిమాకి పోవాలి" అనుకొని ఒంటరిగా సినిమా హాలుచేరి క్యూలో నిలబడ్డాడు రాంబాబు.

"హల్లో మిమ్మల్నే ఇందాకట్నుంచీ పిలుస్తున్నా." లేడీస్ క్యూలో నుంచి మాధవి అరచింది.

"మహాతల్లీ! మళ్ళీ ఇక్కడ దాపురించావా. ఇక చచ్చాపో" అనుకొని అమాయకంగా కొశ్చన్ మార్క్ ఫేస్‌తో అటు తిరిగి "మీరా" అన్నాడు.

"సినిమా కొచ్చారా?" అనడిగింది.

"ఆ" అంటూ తలూపాడు. టిక్కెట్లు గబగబా తీసుకొని మాధవిని తప్పించుకొని మూలగా సీటు చూసుకొని కూర్చున్నాడు.

ట్రయిల్ పార్ట్ వేస్తున్నారు. మనసంతా గందర గోళంగా ఉంది. ఆలోచనలు వెనక్కు మళ్ళాయి. మాధవి చాలా ఫ్రీగా ఉంటుంది. పరమతమ భేదం లేకుండా మాటాడుతుంది. కొంచెం మాట కలిపితే ఇక ఆ వాగుడుకు ఆనకట్ట కూడా పని చెయ్యదు. మాధవి పరిచయం అయిన రోజు సూరిబాబు రాంబాబుని పిలిచి "ఒరే రాంబాబూ! మాధవి పారే సెలయేరు. ఉరికే జలపాతం ఆమె మనసే అనురాగ సుధా భరితం"

అని వర్ణించి తాను అపుడు రాసే కథలో అంతకు ముందున్న హీరోయిన్ పేరు పీకేసి మాధవి పేరు పెట్టి కథ రాశాడు. మాధవితోనే ప్రపంచంగా వూహించు కున్నాడు. ఆశాసౌధాలలో హాయిగా విహరించాడు. చాలా కాలం మాధవే తన సర్వస్వంగా భావించాడు. ఆమెతోనే ఎక్కువకాలం గడపడానికి ప్రయత్నించే వాడు. చాలా ఫ్రీగా మాట్లాడే మాధవి వసంతరావుతో కలిసి తిరిగి నపుడు గుండెలో గునపం దిగినంతగా బాధ పడ్డాడు సూరిబాబు. సుబ్బారావుతో లాన్స్‌లో కూర్చుని కబుర్లు చెప్పినపుడు ఆవేదనతో అల్లాడి పోయాడు. చంద్రశేఖర్‌తో సినిమాకు వెళ్ళినప్పుడు అసూయను అణచుకోలేక బయట పడ్డాడు. ఇలా ఎందుకు చేస్తున్నావని మాధవిని అడిగాడట. దానికి మాధవి ఇచ్చిన సమాధానం సూరిబాబుని కదలించి వేసింది. చాలా బాధ పడ్డాడు. సూరి బాబు బాధ ఎక్కువ కాలం చూడలేక రాంబాబు "సూరి. . ఇలా నువ్వు బెంగపడి నన్ను కంగారు



పెట్టకు బాధ ఇంకొకరితో చెప్పుకుంటే తగ్గుతుందేమో" అని లాలించి బుజ్జగించాడు.

"అది కాదు రాంబాబూ. . నాకు ఆలోచించే శక్తి లేదట., ఇంత చీప్‌గా ప్రవర్తించే నువ్వు రచయితవా అని అడిగింది మాధవి. నీకే ఇంత చిన్న మెదడూ . ఆలోచనా ఉంటే ఇక కథలు కూడానా. . వాటి ద్వారా ప్రజలకు సందేశాలు చ . చ . అని వెళ్ళి పోయిందిరా" అన్నాడు దీనంగా సూరిబాబు.

"ఆ అమ్మాయి అన్న దాంట్లో తప్పేమిట్రా" అన్న రాంబాబుతో సూరిబాబు వారం రోజులు మాటాడలేదు. ఆ తర్వాత మాధవి పలకరించినా ముభావంగా ఉంటూ వచ్చాడు.

ఈ లోగా సినిమా మొదలైంది.

* * *

రాంబాబుకి సోమవారం వీక్లీ ఆఫ్. హోటల్లో భోంచేసి హాయిగా పదకొండింటికీ పడుకొన్నాడు. పోస్ట్‌మేన్ కేకలు పెట్టి ఉత్తరం అందించేవరకూ నిద్రపోయాడు.

ఆ ఉత్తరం రాంబాబుకి వచ్చింది. నాలుగు పక్కలా పసుపుబొట్టు సూరిబాబు మావయ్య తన కూతురికి కొడుకు పుట్టాడని రాశాడు. "అతనికి సూరిబాబు విషయం తెలీదుగా" అను కొన్నాడు రాంబాబు.

"పాపం సూరిబాబు" అనిపించింది రాంబాబుకి చాలా కాలం కిందట ఒకసారి నాగార్జున సాగర్ వెళ్ళారు ఈ మిత్రులిద్దరూ. అక్కడ్నుంచి బస్సులో వచ్చేటప్పుడు తన మామయ్య కూతురు ప్రేమిస్తోందని సూరిబాబు చెప్పాడు.

"అసలు నిన్ను ప్రేమించని ఆడవాళ్ళు ఉన్నార్రా?" అని రాంబాబు వేళాకోళం చేసినా అది నిజమేమోననుకొని "ఏమోరా అదే నా కర్మం కాకుండా ఉంది" అన్నాడు సూరిబాబు.

"సరే ఇంతకీ విషయం ఏమిటి" అనడిగిన రాంబాబుకి మరోకథ చెప్పాడు.

ఆ కథ సారాంశం క్లుప్తంగా సూరిబాబు ఒకసారి తన మావయ్య ఇంటికి వెళ్ళడం జరిగింది చిన్నప్పుడెప్పుడో సూరిబాబుని చూసిన మావయ్య కూతురు అమాంతంగా సూరిబాబుని చేరి. "బావా! నీవేనా నా హృదయ ఫలకం మీద పాలకోవా" అనేసి ప్రేమాామృతం కురిపించేసిందట. దాంతో సూరిబాబు సరదలా నిన్ను విడిచి నేను మనగలనా? అనేసి నాలుగు కథల్లో ప్రేమ వాక్యాల కిచిడిని వల్లించేశాడట. ఆఖరికి నీ మెడలో తాళి కడతానని సూరిబాబూ, నీవు తప్ప అన్యపతి లేదని ఆమె అనుకొని నిర్ణయించేసు కున్నారు. ఆ తర్వాత వాళ్ళ మావయ్య సూరిబాబుకు సరైన ఆస్తి లేదనీ ప్రభుత్వ ఉద్యోగం కాదనీ వేరే సంబంధం చూసి ఆ పిల్లకి పెళ్ళి చేశాడు. దాంతో సూరిబాబు చాలా బాధ పడ్డాడు. విచార సాగరంలో మునిగి దేవదాసులా రెండు ఆర పూటలు తిండిమాని నాలుగు సిగరెట్టు పాకెట్లు కాల్చి నెల రోజులు గడ్డం గీసుకోలేదు. ఇక తప్పని సరై సరి పెట్టేసు కున్నాడు.

"ఎలాగైనా వాడ్ని చూడాలీరోజు" అను కొన్నాడు రాంబాబు. సాయంత్రం త్వరగా బయలు దేరాడు.

విశాలంగా మైదానంలా ఉన్న స్థలాన్ని దాటి ఎత్తుగా, వెడల్పుగా ఉన్న వసారాను దాటుకొంటూ నడుస్తున్నాడు. ఈ లోగా ఒకతను పరుగెత్తుకొంటూ వస్తున్నాడు. వెనకగా నలుగురైదుగురు తరుముతున్నారు.

"నేను వాడ్ని చంపేస్తా. . కాదు లేపేస్తా. నిజంగా మర్డర్ చేస్తా. . నేనంటే ఎవరో తెలుసా. రాక్షసుడ్ని" అంటూ అరుస్తూ వచ్చి రాంబాబు దగ్గర ఆగాడు.

ఎగాదిగా చూశాడు—"ఒరే పార్వతీశం! ఎంత కాలమయిందిరా నిన్ను చూసి. . అమ్మావాళ్ళు బాగున్నారా. . అవును నాన్న చచ్చిపోయాడట. . . పోతే పోనీరా నువ్వున్నా బాగున్నావ్" అంటూండగానే వెనకగా వచ్చిన వాళ్ళు పట్టుకొని లాక్కపోయారు మెల్లిగా గదులు దాటుకొంటూ సూరిబాబు గదిలో కొచ్చాడు. కిటికీలో నుంచి బయటికి చూస్తున్నాడు సూరిబాబు.

"ఒరే సూరి" అన్నాడు రాంబాబు.

సూరిబాబు వెనక్కు తిరగలేదు. గట్టిగా పిలిచాడు రాంబాబు. "ఎవడ్రా అది. . బద్ధి లేదు. . ఇక్కడ ఖాళీగా ఉన్నానా?" అన్నాడు.

మాట్లాడలేదు నేను.

"ఒరే నువ్వా మయూరి కనిపించిందా? ఏమంది?" అనడిగాడు.

తల అడ్డంగా తిప్పాడు రాంబాబు.

"ఛ. . . పోనీ మాధవైనా కనిపించిందా?" అన్నాడు. ఒక వైపు జాలీ. . మరో వైపు బాధ కలిగాయి రాంబాబుకు.

మొట్ట మొదటి సారిగా రాంబాబు పెళ్ళిచూపులకా వచ్చింది మయూరితోనే. ప్రణాళికలు వేశాడు. పథకాలు ఆలోచించాడు . . . అకస్మాత్తుగా మయూరి అభిప్రాయం తనకి సుముఖంగా లేదని తెలిసి డీలా పడ్డాడు. దాంతో ఊహాలోకాలన్నీ మాయమై. . ఆశా సౌధాలన్నీ పునాదులతో సహా బయట పడ్డాయి.

అప్పట్నుంచీ సూరిబాబు మామూలుగా లేడు.